పంచాయతీరాజ్ శాఖలో బదిలీలు

హైదరాబాద్, ఆగస్టు 5 (నమస్తే తెలంగాణ): పంచాయతీరాజ్ శాఖలో పలువురు అధికారులు బదిలీ అయ్యారు. డీఆర్‌డీవో, డీఆర్‌డీఏ, సీఈవో, డీపీవోల స్థానాల్లో కొత్తవారిని నియమించింది. ఈ మేరకు ఆ శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

రెండు రోజుల్లో విచారణ నివేదిక ఇవ్వండి

- ఇబ్రహీంపట్నం ఆర్డీవోకు జిల్లా కలెక్టర్ ఆదేశం
- ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ శశాంక్ తనిఖీ

ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 5: రంగారెడ్డి జిల్లా మంచాల, ఇబ్రహీంపట్నం మండలాల పరిధుల్లో భూముల డబుల్ రిజిస్ట్రేషన్ల వ్యవహారంతో పాటు తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రైవేటు వ్యక్తుల దందాపై సమగ్ర విచారణ చేసి, రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డిని ఆదేశించారు. రాచకొండ పరిధిలో వేలాది ఎకరాలు గతంలోనే రిజిస్ట్రేషన్లు జరగ్గా.. ఆ భూములను తక్కువ ధరకు డబుల్ రిజిస్ట్రేషన్ చేస్తున్న వ్యవహారంపై సోమవారం 'నమస్తే తెలంగాణ' 'రాచకొండలో అరాచకకాండ' శీర్షికన కథనం ప్రచురించింది. ఇందుకు స్పందించిన కలెక్టర్ శశాంక్ వెంటనే విచారణ చేయాల్సిందిగా ఆర్డీవోను ఆదేశించారు. సోమవారం ఇబ్రహీంపట్నంలోని ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన ఆయన ఆర్డీవో, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాచకొండ పరిసర ప్రాంతాల్లో గుట్టుగా సాగుతున్న భూ దందాలో భాగంగా డబుల్ రిజిస్ట్రేషన్ల వ్యవహారంపై ఆరా తీసినట్టు తెలిసింది. రెండు రోజుల్లో ఈ విషయంపై పూర్తిస్థాయిలో నివేదికను తనకు అందజేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా రెవెన్యూ కార్యాలయాల్లో ప్రైవేటు వ్యక్తులతోపాటు దళారులు కూడా ప్రవేశించటాన్ని ప్రస్తావించి తగు సూచనలు చేసినట్టు సమాచారం. కలెక్టర్ వెళ్లిన అనంతరం ఆర్డీవో అనంతరెడ్డి 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశానుసారం రెండు రోజుల్లో విచారణ చేసి, నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

- పాత ప్లాంట్ కూలింగ్ టవర్ల కూల్చివేత

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ వెలుగులు విరజిమ్మిన కేటీపీఎస్ పాత ప్లాంట్ ఓఅండ్ ఎంలో 8 యూనిట్లకు చెందిన 8 కూలింగ్ టవర్లను సోమవారం కూల్చివేశారు. కంపెనీ ప్రతినిధులు, జెన్కో అధికారులు పర్యవేక్షించారు. కేటీపీఎస్ 5వ దశ నుంచి రాష్ట్ర గ్రిడ్‌కు వెళ్లే లైన్లలో విద్యుత్ సరఫరాను నిలిపివేసి వేరే మార్గం ద్వారా సరఫరా చేశారు. – పాల్వంచ

చేపలు లేని చెరువులు!

- పంపిణీకి ముందుకురాని సరఫరాదారులు
- టెండర్లు దాఖలు చేయడానికి నిరాసక్తత
- మూడుసార్లు గడువు పెంచినా స్పందన నిల్

తొలిసారి ఒకటి.. రెండోసారి మూడు

హైదరాబాద్, ఆగస్టు 5(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలతో గ్రామాల్లోని చెరువులు జలకళ సంతరించుకున్నాయి. కానీ ఇంతవరకు ఆ చెరువునీటిలో చేప పిల్లలను వేయలేదు. మత్స్యకారుల కోసం ప్రభుత్వం ప్రతిఏటా చేపపిల్లలను కొని చెరువుల్లో వేస్తున్న తెలిసిందే. ఈ ఏడాది చేపల పంపిణీకి సరఫరాదారులెవరూ ముందుకురావడం లేదు. చేప పిల్లల పంపిణీ కోసం ప్రభుత్వం గత నెల 9న టెండర్లను ఆహ్వానించగా సరైన స్పందన రావడం లేదు. తొలిసారి ఒకే ఒక్క టెండర్ దాఖలు కావడంతో గడువు పొడిగించారు. రెండోసారి ముచ్చటగా ముగ్గురు మాత్రమే టెండర్ వేయడంతో మరోసారి గడువు పొడిగించారు. పాత బకాయిలు చెల్లించేంత వరకు టెండర్లు వేయబోమని సరఫరాదారులు తేల్చి చెబుతున్నారు. పాత బకాయిలు చెల్లించకుండా, వాటిపై హామీ ఇవ్వకుండా కొత్త టెండర్లు పిలవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుత టెండర్ దాఖలు చేయాలంటే ఈఎండీ చెల్లించేందుకు కూడా తమ వద్ద డబ్బులు లేవని, ఇక టెండర్లు ఏ విధంగా వేస్తామని అంటున్నారు.

ఈ ఏడాది 85 కోట్ల చేప పిల్లల్ని పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న మత్స్యశాఖ జూలై 9న నోటిఫికేషన్ జారీచేసింది. టెండర్ దాఖలకు జూలై 23 వరకు అవకాశం కల్పించింది. ఒకే ఒక టెండర్ దాఖలు కావడంతో గడువును ఆగస్టు 2 వరకు పొడగించింది. రెండోసారి కేవలం మూడు టెండర్లే దాఖలయ్యాయి. ఖమ్మం జిల్లాలో ఒకటి, మహబూబాబాద్ జిల్లాలో రెండు టెండర్లు వచ్చాయి. దీంతో అధికారులు మళ్లీ ఈ నెల 13 వరకు గడువు పెంచారు. ఇప్పుడైనా పూర్తిస్థాయిలో టెండర్లు వస్తాయా లేదా అనేది ప్రశ్నార్థకంగా ఉంది. నిరుడు ఏకంగా 130 వరకు టెండర్లు దాఖలయ్యాయి.

బకాయిలు చెల్లిస్తేనే...

నిరుడు సుమారు రూ.104 కోట్ల విలువైన 86 కోట్ల చేపలు, రొయ్య పిల్లల్ని ప్రభుత్వం పింపిణీ చేసింది. అయితే అప్పటికే ఎన్నికల హడావిడి మొదలుకావడంతో వీళ్లకు బిల్లులు చెల్లించలేకపోయింది. ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేప పిల్లల పథకంపై విచారణకు ఆదేశించి, గత సరఫరాదారులకు బిల్లులను నిలిపేసింది. సరఫరాదారులు ఎన్నిమార్లు పలువురు మంత్రులను, ఉన్నతాధికారులను, ప్రభుత్వ పెద్దల్ని కలిసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో తాజాగా ప్రభుత్వం పిలిచిన టెండర్లలో పాల్గొనకూడదని సరఫరాదారులు నిర్ణయించారు. పాత బకాయిలు చెల్లిస్తేగానీ టెండర్లలో పాల్గొనబోమని తేల్చి చెప్పారు.

చిన్న, పెద్ద పత్రికల విభజన చెల్లదు : హైకోర్టు

హైదరాబాద్, ఆగస్టు 5 (నమస్తే తెలంగాణ): పత్రికల్లో పనిచేసేవారికి అక్రెడిటేషన్ కార్డుల జారీలో పెద్ద పత్రికలు, చిన్న పత్రికల విభజనను హైకోర్టు తప్పుపట్టింది. చిన్న పత్రికలను ఏ, బీ, సీ, డీలుగా విభజించడం చెల్లదని తీర్పిచ్చింది. జీవో 230లో షెడ్యూల్-ఇలోని నిబంధన చెల్లదని పేర్కొంది. రెండు నెలల్లోగా చిన్న పత్రికలకు అక్రెడిటేషన్ ప్రయోజనాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇచ్చింది. అక్రెడిటేషన్ కార్డుల జారీకి 2016లో ఇచ్చిన జీవోలోని నిబంధనలు వివక్షపూరితంగా ఉన్నాయని మహబూబ్‌నగర్‌కు చెందిన టీ కృష్ణ వ్యాజ్యంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావుతో కూడిన ధర్మాసనం ఇటీవల విచారణ జరిపింది.

కవిత బెయిల్ పిటిషన్‌పై 7న తుది వాదనలు

హైదరాబాద్, ఆగస్టు 5 (నమస్తే తెలంగాణ) : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవితకు డిఫాల్ట్ బెయిల్‌పై విచారణ మళ్లీ వాయిదా పడింది. ఈ నెల 7న తుది వాదనలు వింటామని ట్రయల్ కోర్టు జడ్జి కావేరి బవేజా తెలిపారు. నిర్దేశిత 60 రోజుల గడువులో పూర్తిస్థాయి చార్జిషీట్ దాఖలులో సీబీఐ విఫలమైందని జూలై 8న కవిత తరపు న్యాయవాదులు వాదనలు వినిపించిన విషయం తెలిసిందే. ఈ కేసులో కవితను ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేయగా, ఈడీ కేసులోనూ కవితకు జ్యుడీషియల్ రిమాండ్‌ను ఆగస్టు 13వరకు పొడిగించింది.

బదిలీకి వ్యవసాయ ఉద్యోగుల ససేమిరా

- ట్రాన్స్‌ఫర్లను ఆపించేందుకు పైరవీలు
- ఉన్నతాధికారులపై రాజకీయ ఒత్తిళ్లు

హైదరాబాద్, ఆగస్టు 5(నమస్తే తెలంగాణ): వ్యవసాయశాఖలో ఒకే చోట ఏండ్లుగా పాతుకుపోయిన ఉద్యోగులు ఈ బదిలీల్లో సైతం తమ స్థానాన్ని ఖాళీ చేసేందుకు ససేమిరా అంటున్నారు. ఏ విధంగా అయినా సరే బదిలీని ఆపించేందుకు నానాతంటాలు పడుతున్నారు. ఇందుకోసం పలుకుబడితో పైరవీలు సాగిస్తున్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇలా రాజకీయ నేతల నుంచి సిఫార్సు లేఖలతో వ్యవసాయశాఖ కమిషనరేట్ చుట్టూ తిరుగుతున్నారు. బదిలీని ఆపేందుకు ఉన్నతాధికారులపై రాజకీయంగా ఒత్తిడి చేయిస్తున్నట్టు తెలిసింది. ఈ బదిలీలేంటోగానీ పైరవీలు, ఫోన్లు, ఒత్తిళ్లను తట్టుకోలేకపోతున్నామంటూ పలువురు అధికారులు వాపోతున్నారు. వ్యవసాయశాఖలో వందల సంఖ్యలో ఉద్యోగులు ఒకే చోట పది, పదిహేనేండ్లుగా విధులు నిర్వరిస్తున్నారు. అంతకుముందు వాళ్లకు బదిలీ అయినప్పటికీ తమ పలుకుబడి, పైరవీలతో మళ్లీ అదే స్థానంలో తిష్టవేశారు. ఇప్పుడు మళ్లీ బదిలీల ప్రక్రియ జరుగుతుండటంతో ఏండ్లుగా తిష్టవేసిన అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నట్టు తెలిసింది. బదిలీల్లో దూరం వెళ్లాల్సి వస్తుందేమోననే భయంతో బదిలీని ఆపించేందుకు స్థాయికి మించి పైరవీలు చేస్తున్నట్టు వ్యవసాయశాఖ డైరెక్టరేట్‌లో జోరుగా చర్చ జరుగుతున్నది. బదిలీల పూర్తికి రెండు రోజుల గడువే ఉండటంతో ఉద్యోగులు తమ పైరవీలకు మరింత పదును పెట్టినట్టు తెలిసింది. ఒక వేళ బదిలీ చేయడం తప్పనిసరైతే.. జిల్లాలకు కాకుండా ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వాలంటూ కోరుతున్నట్టు సమాచారం. అయితే బదిలీల్లో ఉన్నతాధికారులు పైరవీలకు తావు ఇవ్వటం లేదని తెలిసింది. ఎవరైనా సరే బదిలీ జాబితాలో ఉంటే కచ్చితంగా వెళ్లాల్సిందేనని తేల్చి చెప్తున్నట్టు సమాచారం.

బదిలీ, డిప్యూటేషన్, ఓడీకి ప్రత్యేక కమిటీ

హైదరాబాద్, ఆగస్టు 5 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, లెక్చరర్లు వ్యక్తిగత కారణాలు, ఇతర సమస్యలతో తమను బదిలీ చేయాలని, ఓడీ(ఆన్ డ్యూటీ) ఇవ్వాలని, వేరే చోటుకు డిప్యూటేషన్‌పై పంపించాలని అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతుంటారు. మెడికల్, పర్సనల్, స్పౌజ్ వంటి ఇతర కుటుంబ కారణాలను చూపుతూ అధికారులకు భారీగా దరఖాస్తులు అందుతున్నాయి. ఇది పెద్ద సమస్యగా మారింది. ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక మీదట ఈ తరహా వచ్చే అర్జీలను ఈ కమిటీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటుంది. కళాశాల విద్యా కమిషనర్, సాంకేతిక విద్యా కమిషనర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి, ఇంటర్ విద్యా డైరెక్టర్ సభ్యులుగా ఉండగా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. పైరవీలకు తావులేకుండా నేరుగా లేదా ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక వెబ్ పోర్టల్లో ఉపాధ్యాయులు, లెక్చరర్లు ప్రతీ ఏడాది మే, ఆగస్టు, నవంబర్ మొదటి వారంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మూడో వారంలో సమావేశమై నిర్ణయం తీసుకొని అదే నెలలో 25లోపు సంబంధిత హెచ్‌ఓడీలకు ఆదేశాలు జారీ చేస్తుంది. కమిటీ తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు బదిలీలు, ఓడీ, డిప్యూటేషన్‌కు చర్యలు తీసుకుంటారు.

చిత్రం

చుట్టమల్లె చుట్టేస్తావే తుంటరి చూపు..

ఎన్టీఆర్ 'దేవర' సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ని మేకర్స్ వేగవంతం చేశారు. ఇప్పటికే ఈ సినిమాలోని తొలిపాట 'ఫియర్ సాంగ్' మాస్ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే. సోమవారం రెండోపాట విడుదలైంది. 'చుట్టమల్లె చుట్టేస్తావే తుంటరి చూపు.. ఊరికే ఉండదు కాసేపు.. అస్తమానం నీ లోకమే నా మైమరపు.. చేతనైతే నువ్వే నన్నాపూ..' అంటూ హీరోయిన్ పాయింట్ ఆఫ్‌వ్యూలో సాగే ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రాయగా, అనిరుధ్ స్వరపరిచారు. శిల్పారావు ఆలపించారు. కథానాయకుడిపై తనకున్న ప్రేమను కథానాయిక ఆవిష్కరించేలా సాహిత్యం, చిత్రీకరణ సాగింది. ఎన్టీఆర్, జాన్వీకపూర్‌లపై మోస్ట్ రొమాంటిక్‌గా దర్శకుడు కొరటాల శివ ఈ పాటను తెరకెక్కించినట్టు తెలుస్తున్నది. రత్నవేలు ఛాయాగ్రహణం విజువల్ వండర్‌గా సాగింది. ఈ పాటలో ఎన్టీఆర్ స్టైలిష్‌గా కనిపిస్తుంటే, జాన్వీ గ్లామర్ అవతార్‌లో యూత్‌ని ఆకట్టుకునేలా ఉంది. రెండు భాగాలుగా ఈ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 27న 'దేవర 1' విడుదల కానుంది. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి మిక్కిలి నేని సుధాకర్, హరికృష్ణ.కె నిర్మాతలు. సమర్పణ: నందమూరి కల్యాణ్‌రామ్.

పతాక ఘట్టాల్లో

విడుదల ఆలస్యం అవుతున్నా.. 'పుష్ప 2' క్రేజ్ మాత్రం అంతకంతకూ పెరుగుతూనే ఉంది. టీజర్‌తోపాటు విడుదలైన రెండు పాటలకు అనూహ్యమైన స్పందన రావడంతో సినిమాపై అంచనాలు అమాంతం పెరిగాయి. దేవిశ్రీ సంగీతం, చంద్రబోస్ సాహిత్యం, బన్నీ స్టైల్, స్టెప్స్, రష్మిక అందచందాలు.. వీటన్నింటికీ అందరూ ఫిదా అయిపోతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో భారీ వ్యయంతో నిర్మించిన సెట్‌లో ఈ సినిమా పతాక సన్నివేశాలను దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. ఈ సీక్వెన్స్ సినిమాకే హైలైట్‌గా ఉండనుందని మేకర్స్ చెబుతున్నారు. డిసెంబర్ 6న విడుదల కానున్న ఈ చిత్రం మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై తెరకెక్కుతున్నది. నవీన్ ఎర్నేని, వై.రవి శంకర్ ఈ చిత్రానికి నిర్మాతలు.

ప్రభాస్‌తో జోడీగా?

చిత్రసీమలో కొన్ని కాంబినేషన్స్ ఎప్పుడూ కొత్తగానే అనిపిస్తాయి. అలాంటి వాటిలో ప్రభాస్-త్రిష జోడీ ఒకటి. వెండితెరపై హిట్‌పెయిర్‌గా గుర్తింపుతెచ్చుకుందీ జంట. వారిద్దరు కలిసి నటించిన 'వర్షం' 'బుజ్జిగాడు' 'పౌర్ణమి' చిత్రాలు అభిమానులను ఎంతగానో అలరించాయి. ముఖ్యంగా 'వర్షం' సినిమాలో ప్రభాస్, త్రిష మధ్య పండిన కెమిస్ట్రీని ఎప్పటికీ మరచిపోలేం. తాజా సమాచారం ప్రకారం ఈ హిట్ పెయిర్ మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ 'స్పిరిట్' చిత్రంలో నటించబోతున్న విషయం తెలిసిందే. ఇందులో ప్రభాస్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో త్రిషను కథానాయికగా ఖరారు చేయబోతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయంలో ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడుతుందని అంటున్నారు. ఈ ఏడాది చివరలో 'స్పిరిట్' సెట్స్‌మీదకు వెళ్లనుందని సమాచారం. ఇదిలావుండగా ఇటీవలే త్రిష 'బృంద' సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇందులో ఆమె అభినయానికి ప్రశంసలు లభిస్తున్నాయి.

పొట్ట చెక్కలయ్యేలా నవ్విస్తాం

'ఇది పక్కా గోదారోళ్ల సినిమా. నవ్వి నవ్వి థియేటర్ల నుంచి బుగ్గలు, పొట్ట నొప్పితో బయటకు వస్తారని గ్యారెంటీగా చెప్పగలను. పిఠాపురంలో ఈ వేడుక జరపడం ఆనందంగా ఉంది. మా సంగీత దర్శకుడు రామ్ మిర్యాలది ఈ ఊరే అని ఇప్పుడే తెలిసింది. అందుకే.. ఇందులోని పాటల్ని అద్భుతంగా కంపోజ్ చేశారాయన. అందరికీ నచ్చేలా సినిమా ఉంటుంది' అని బన్నీ వాస్ అన్నారు. నార్నె నితిన్, నయన్ సారిక జంటగా నటించిన చిత్రం 'ఆయ్'. అంజి కె.మణిపుత్ర దర్శకుడు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు, విద్యా కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ నెల 15న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్‌ని పిఠాపురంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బన్నీవాసు మాట్లాడారు. తమ కష్టానికి తగ్గ ప్రతిఫలాన్ని మీరంతా సక్సెస్ రూపంలో ఇవ్వాలని నార్నె నితిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రైలర్‌ని ఎంత ఎంజాయ్ చేశారో, సినిమాను అంతకు మించి ఎంజాయ్ చేస్తారని, నవ్విస్తూనే చిన్న చిన్న ఎమోషన్స్ టచ్ చేశామని దర్శకుడు అంజి కె.మణిపుత్ర చెప్పారు. ఇంకా చిత్ర యూనిట్ సభ్యులతోపాటు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, ఏపీ తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ కూడా మాట్లాడారు.

స్వేచ్ఛ కోసం చేసే పోరాటం

'పా రంజిత్ నా అభిమాన దర్శకుడు. ఆయనతో సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథ ఇది. ఇందులో స్వేచ్ఛ కోసం చేసే పోరాటం ప్రధానాంశంగా ఉంటుంది' అన్నారు చియాన్ విక్రమ్. ఆయన కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'తంగలాన్' ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకురానుంది. పా రంజిత్ దర్శకత్వంలో పీరియాడిక్ మూవీగా తెరకెక్కించారు. సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో విక్రమ్ మాట్లాడుతూ 'బంగారం వేట చుట్టూ ఈ కథ నడుస్తుంది. అసమానతలకు గురైన ఓ తెగ స్వేచ్ఛ కోసం ఎలాంటి పోరాటం చేశారన్నది స్ఫూర్తివంతంగా ఉంటుంది. తంగలాన్ అన్నది ఓ తెగ పేరు. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాను. మేకప్ కోసం గంటల కొద్ది సమయం పట్టేది. మనకు ఇష్టమైన పని దొరికినప్పుడు ఆకలి, నిద్ర మరచిపోతాం. ఈ పాత్రను ఎంతగానో ఇష్టపడి చేశాను కాబట్టి షూటింగ్ జరిగిన ప్రతీ రోజుని ఎంజాయ్ చేశాను. అవార్డులు నాకు ఇష్టమే కానీ..అంతకంటే ముఖ్యంగా ప్రేక్షకుల ప్రశంసలు ఎక్కువ సంతోషాన్నిస్తాయి' అన్నారు. ఈ సినిమాలో తాను ఆరతి అనే పాత్రలో కనిపిస్తానని, ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇటీవల కాలంలో రూపొందిన టఫెస్ట్ మూవీ ఇదేనని కథానాయిక మాళవిక మోహనన్ తెలిపింది. ఈ సినిమాలో దర్శకుడు పా రంజిత్ ఓ కొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేశారని మరో నాయిక పార్వతీ తిరువోతు పేర్కొంది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండర్ నోటీస్ నం.45 to 47_DRM_W_HYB తేది: 02.08.2024

దిగువ తెలిపిన పనుల కొరకు డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున 27.08.2024న 15.00 గం.వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

1. టెండర్ నం.45_DRM_W_HYB పని పేరు: HYB డివిజన్: SC- 01.07.2024 నుండి 30.06.2025 వరకు గల కాలానికి ADEN/EI /HYB నియంత్రణలోని SSE/SEC-I/SLGD, SSE/SEC.II/ SLGD, SSE/W/IRISET, SSE/ W/WW/SLGD & SSE/W/SLGD అధికార పరిధిలో క్వార్టర్స్ మరియు సర్వీస్ బిల్డింగ్స్ వార్షిక మరమ్మతులు/ నిర్వహణ. సుమారు విలువ: రూ. 54691251/-, బయానా: రూ. 423500/-

2. టెండర్ నం.46_DRM_W_HYB పని పేరు: A) 7THBN/RPSF/MLY వద్ద 9 యూనిట్లు టైప్ II క్వార్టర్స్‌కు 18 యూనిట్స్ (2 బ్లాకులుx 9యూనిట్స్ యొక్క నవీకరణ/ విలీనం చేయుట, B) హైదరాబాద్ డివిజన్-GOC వద్ద అకామడేట్ ఆల్టర్నేటివ్ కంట్రోల్ ఆఫీస్‌కు రికార్డ్ రూం (3వ అంతస్తు) విస్తరణ. సుమారు విలువ: రూ. 11672909/-, బయానా: రూ.208400/-

3. టెండర్ నం.47_DRM_W_HYB పని పేరు: హైదరాబాద్ డివిజన్ - సౌత్ లాలాగూడ వద్ద ఆఫీసర్స్ బంగ్లాలు మరియు క్వార్టర్స్ యొక్క ఫ్లోరింగ్, రూఫ్ లీకేజిలు, కోర్టియార్డ్స్, టాయిలెట్స్, గ్యారేజెస్ మొదలగు వాటికి మరమ్మతులు. సుమారు విలువ: రూ. 19999417/-, బయానా: రూ.250000/-

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించండి.

డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్

ఇ-టెండర్ నోటీస్ నెం. 446/DRM/W/GNT

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ తెలిపిన సంతకందారు 28.08.2024న 15.30 గం. వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. టెండర్ ఐడి: 2725, Sr DEN/DEN: West, పని వివరణ: GNT-NDL సెక్షన్‌లో Br No.311, 308, 333 &325 వద్ద PSC స్లాబ్స్‌తో ప్రస్తుతమున్న స్టీల్ గిర్డర్స్ రిప్లేస్‌మెంట్. సుమారు విలువ: రూ.46344346/-, బిడ్ సెక్యూరిటీ: రూ.381700/-

2. టెండర్ ఐడి: 2726, Sr DEN/DEN: West, పని వివరణ: GNT-NDL సెక్షన్‌లో Br No.431, 453 & 12N వద్ద PSC స్లాబ్స్‌తో ప్రస్తుతమున్న స్టీల్ గిర్డర్స్ రిప్లేస్‌మెంట్. సుమారు విలువ : రూ.87872948/-, బిడ్ సెక్యూరిటీ : రూ.589400/-

3. టెండర్ ఐడి: 2727, Sr DEN/DEN: West, పని వివరణ: GNT-NDL సెక్షన్‌లో Br No.462, 472 & 473 వద్ద PSC స్లాబ్స్‌తో ప్రస్తుతమున్న స్టీల్ గిర్డర్స్ రిప్లేస్‌మెంట్. సుమారు విలువ: రూ. 72885092/-, బిడ్ సెక్యూరిటీ: రూ. 514400/-

4. టెండర్ ఐడి: 2728, Sr DEN/DEN: West, పని వివరణ: NDKD-MCLA సెక్షన్‌లో Br No.58 & 59 యొక్క అరిగిపోయిన టాప్ ఫ్లాంజ్ ప్లేట్స్ ప్రతిపాదిత రిప్లేస్‌మెంట్. సుమారు విలువ: రూ. 6779171/-, బిడ్ సెక్యూరిటీ: రూ.135600/-

5. టెండర్ ఐడి: 2729, Sr DEN/DEN: North, పని వివరణ: NDKD-MCLA సెక్షన్‌లో Br No.97, 117&126 వద్ద PSC స్లాబ్స్‌తో స్టీల్ గిర్డర్స్ రిప్లేస్‌మెంట్. సుమారు విలువ: రూ. 41231642/-, బిడ్ సెక్యూరిటీ: రూ. 356200/-

1. ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేది: 28.08.2024న 15.30 గం. వరకు దాఖలు చేయవచ్చును. సవివరమైన సమాచారం కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.inకు లాగాన్ అవ్వండి. 2. ఏదేని తదుపరి కమ్యూనికేషన్/ సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.inద్వారా మాత్రమే తెలియజేయబడును.

డివిజినల్ రైల్వే మేనేజర్ (పనులు), గుంటూర్

ఇ-టెండర్ నోటీస్ నం. 34-Dy/CE/ GS/GNT తేది: 02.08.2024

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ తెలిపిన సంతకందారు 28.08.2024న 15.30 గం. వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. టెండర్ ఐడి: 69, సెక్షన్: Dy/CE/GS/GNT, పని వివరణ: GNT డివిజన్‌లో మొత్తం 13 LCs కు బదులుగా ROB/RUB నిర్మాణం కొరకు సాధ్యాసాధ్యల స్టడీ, ఇన్వెస్టిగేషన్ చేయుట, DGPS/ టోటల్ స్టేషన్‌తో డిటేయిల్డ్ సర్వే, అలైన్‌మెంట్ మార్కింగ్, సాయిల్ ఇన్వెస్టిగేషన్, GAD తయారీ మరియు DPR దాఖలు చేయుట. SW 1: GNT-KCC స్టేషన్: Lc (4) 01 నెం., SW 2: 12 నెం.ల LCs GNT-NDKD సెక్షన్ (4): 6,27,40.81, GNT-TEL సెక్షన్ (1): 2A, GNT-NDL సెక్షన్ (4): 312, 181, 184, 206 మరియు GNT-KCC సెక్షన్ (3): 2,3 మరియు 4, సుమారు విలువ: రూ.89,45,260.61/-, బయానా: రూ.1,78,900/-

1. ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేది: 28.08.2024న 15.30 గం. వరకు దాఖలు చేయవచ్చును. సవివరమైన సమాచారం కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.inకు లాగాన్ అవ్వండి. 2.ఏదేని తదుపరి కమ్యూనికేషన్/ సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.inద్వారా మాత్రమే తెలియజేయబడును.

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్, గతిశక్తి, గుంటూర్

టెండర్ నోటీస్/10/2024-25, తేది: 02.08.2024

దిగువ తెలిపిన పనుల కొరకు సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ ట్రాక్షన్/ గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. టెండర్ నెం.: GTL-TRD-29-eTN-14-2024-25, పని పేరు: గుంతకల్ డివిజన్- గుంతకల్ డివిజన్‌లో లీడింగ్ పవర్ ఫ్యాక్టర్ కర్టైల్‌మెంట్ అరేంజిమెంట్ ఏర్పాటుచేయుట. సుమారు విలువ: రూ. 46,43,500/-, బయానా: రూ. 92,900/-

2. టెండర్ నెం.: GTL-TRD-29-eTN-15-2024-25, పని పేరు: గుంతకల్ డివిజన్- గుంతకల్ డివిజన్‌లో 35 స్టేషన్ యార్డ్స్ కొరకు TM సైడింగ్స్/బల్లాస్ట్ సైడింగ్స్/ PQRS సైడింగ్స్ విద్యుదీకరణ. సుమారు విలువ: రూ. 3,52,68,519/-, బయానా: రూ. 3,26,400/-

ముగింపు తేది మరియు సమయం: 26.08.2024 న 15.00 గం.

గమనిక: 1. టెండర్ డాక్యుమెంట్‌ను www.ireps.gov.in ఉచితంగా టెండర్ దారులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

సీనియర్ డివిజనల్ ఎ